# ఆంధ్రా పారిస్

## 1

మావూరికి ఆంధ్రాపారిస్ అని నిక్‌నేమ్ పెట్టారు జనులు. మా తెలుగుభాషకు ఇటాలియన్ ఆఫ్‌ది ఈస్ట్ అనే బిరుదున్నది. హాల్డేన్ అనే ఒక గొప్పవ్యక్తి తెలుగు భాషలో చాలా పదాలున్నాయి మాషావదాలకి సరి అయిన అర్థమిచ్చేపదాలున్నాయి అని పొగిడాడు ఆంధ్రభోజుని ఆస్థానంలో వికటకవి అనేబిరుదు పొంది, రాయలునే మెప్పించగలిగినవాడు, అప్పుడప్పుడు కాపాడినవాడూ, రాజు తెలివితక్కువన బడితే అన్యాపదేశంగా బుద్ధిగరపగలిగినవాడూ అయినకవి యింటిపేరు మావూరి పేరే,

పారిస్‌నగరంలో ఫాషన్స్ మారుతూవుంటాయి, సుంద రాంగు లుంటారు. భాగ్యశాలురలో ఒకరైన ఆగాఖాన్‌గారు పారిషియన్‌వనితని పెళ్ళాడారు. పారిషియన్స్ గొప్ప నాగరకులు నాజూగ్గావుంటారు. అయినదానికీ కానిదానికీ వీధినబడరు. గప్‌చుప్ కథకచక్రవర్తి మొపాసా పారిషియనే ఆయనకథలను వచనగేయాలంటారు మరుపురాపు సింబావిజం, హాస్యం, అవి నీతి, దయ, నిస్సహాయత, విశ్వాసము, దారుణము, యేది పాతివ్రత్యము అని వ్యంగ్యరచనలు అపారంగా చేశాడు. యెంతగా మెచ్చబడ్డాయంటే, కౌంట్ అలెక్స్ లియోటాల్‌స్టాయంటి గొప్పరచయిత మొపాసాకథలను రెండింటిని రష్యన్‌భాషకి వహించాడు టాల్‌ఆఫ్ ఫాట్ అనేకథను ఫస్ట్‌షార్ట్‌స్టోరీ రచయిత అయిచలంగారు తెలుగులోకి తర్జుమా చేసి తెలుగు జీవితంలాగా అర్థమయ్యేట్టు వ్రాశారు.

పారిషియన్స్ నాగరకత యెంతగొప్పదంటే, భార్యాభర్తలు ద్వేషించుకుంటూ, తిట్టుకుంటూ వంచించూకుంటూ

కలిసివుండక, స్నేహంగానేవుండి లావాకారం విడిపోతారు ఒకయింట్లో వుండక్కర్లేదు, బంధముండదు యెవరిఖర్చు వారు చూసుకుంటారు. అంతే కాని అవసరానికి, ఆపదలోనూ ఆదుకుంటూనే వుంటారుట వెలివేయడు యాగిచేయదు అదీ నాగరకత.

రష్యాలోయింకా నాగరకత చూడగలంట అయిదుకోపెక్కలకు పెళ్లి, అయిదు కోపెక్కలకు విడాకులు పొందచ్చుట

ఆంధ్రాపారిస్‌లో గూడా, అలంకారాలు, ఆచారాలు, రీతిరివాజుల్లో మార్పులు వచ్చాయి, పారిస్ నగరమంతగా ఆంధ్రాపారిసవిస్తరించకముందు. అడివిలాగా వున్నప్పుడు ప్రకృతిని అనుకరిస్తూనగలు చేయించుకుని పెట్టురునే వారు పాదాలకి తుమ్మకాయగొలుసులు, అందెలు కడియాలు గొళ్లెపు గొలుసులు, గజ్జెలు, మెడకు బంగారు తీగకంటె, మెలికకంటె ఉసిరికాయల గుళ్ళకంటె, గజ్జెలపట్టెడ, నాను పట్టెడ కంఠసరులు, జిగినీ గొలుసు వలకసరులు, కాశికాయగుళ్లు నానుతాడు ముక్కుకి ముక్కర, బేసరి బులాకీ, నత్తు, చెవలకి కమ్మలుదుద్దులు. బుట్టజాలిలీలు చంపసరాలు. గూబ్బాలివీలు బొగడలు. తోగులు, నడుముకి పాదావడ్డాణం, గజ్జెలవడ్డాణం వంకీగజ్జెలవడ్డాణం, గోవర్ధనగొలుసు మొహిరీంగొలుసు జిలేబీ గొలుసు, కట్టదండ, కాసులదండ సైకిలుగొలుసు, అటుకుల గొలుసు, వమిటగొలుసు, మట్టెలు పిల్లాళ్లు. తంకిపాపటచింనీ, సూర్యుడు చంద్రుడు, నాగరం, కెంపులబిళ్ల. జడకుచ్చులు. కొప్పుగొలుస్తు నాభరణం, జూకాలు, రాగిడీ సవరకుప్పె చేతులకు మురుగులు మురిడీగొలుసులు చెకిగ్గాజులు ఉంగరాలు

అలా అన్ని కులాలవారూ శక్తికొద్దీవెండిబంగారాలు ఒంటిమీద పెట్టుకునేవారు, మగవారూ తావళం ధర్భవుంగరం రుద్రాక్షలతావళం మురుగులు పెట్టుకునేవారు,

అన్నీ మారి నగలు మోటు అయి నగలుమాయమైనాయి సన్ననిగొలుసు రెండోవేతికి వాచీ లాకెట్‌వున్న గొలుసు మొదట్లో చిన్నబిడ్డలక్కూడా మొలతాడు పులిగోరు పతకమున్న గొలుసు ఆడపిల్లకి పిల్లకాసులు అయిదు ఆంజనేయబిళ్లా చెవులకి వేపకాయలు మొలకిబిళ్ల దిష్టితాకకుండా బొట్టుకాటుకా నల్ల గాజును దొంగలభయం ధరలుపెరిగాయి మజూరీ పెరిగింది

కొరనాటి చీరలు అద్దకం చీరలు అంచుచీరలు పెద్దాపూర్ సిల్క్ మొఖ్‌మల్ బనారస్‌పట్టు వాయిల్ సింగపూర్ చీటీ అలా ధరించేవారు శైలాస్ నైలెక్స్ డ్రిప్ అండ్ డ్రైరేయాన్ రేమాండ్ పుల్‌వాయిల్ ఇంకాలేటెస్టువి వచ్చాయి చీరలు అయిదుమీటర్లు, రవికలు మారి మారి పైకిపోయి మెడపెద్దదై అరగజంచాలు జంపర్ పుల్లోవర్ ముడివేసుకునేవి జివ్వున్నవి.

తిండిలోనూ చాలామార్పు వచ్చింది జొన్నన్నం దంపుడు బియ్యం ఆవ్రిగడ పాలా్ర టగద కేళీలు, సన్నాలు వంకసన్నాలు డిల్లీభోగాలు బంగారుతీగలు రాత్రివండిన అన్నం పొద్దున్నే పిల్లలకు పెట్టి వెన్న పూరగాయా మీగడపెరుగు నూకలనెయ్యి గోంగూర, ఆవకాయ వేసేవారు ఇపుడు కాఫీ, టీ టిఫినూ బిస్కత్తులు కంప్లాను, బోరన్‌వైటా డైరీపాలు యెవ్వీవిడే పిండిపాలూ, ప్రూటీ. టాఫీ రొట్టె, బిస్కు కెకుతింటారు కొన్నిటి పేర్లే తెలియవు అరిశ. పేడీ బొబ్బట్లు వెన్నప్పం మిఠవసున్ని

వప్పండలు నువ్వుజీళ్లాపోయి ఐస్ క్రీమ్ ఐస్ ఫ్రూట్ బాగా డబ్బులాగుతాయి. బొంబాయి స్వీట్సు, కరాచి, బందరు. ఢిల్లీ స్వీట్సు.

ఆంధ్రా పారిషియన్సు పేరువిషయంలో పారిషియన్సు కేమీ తీసిపోరు పారిషియన్సుకి డైవోర్సుతో అవసరం వస్తుందేమో అదేదన్నా భరోసావివాదమూ యిస్తాయేమో ఆంధ్రా పారిషియన్సుకి అటువంటి అవసరంలేదు పట్టింపు లేకుండా ముందంజలేసి ప్రగతి సంపాయించారు.

రామాయణంలో చిన్న హాస్యకథవున్నది దండకారణ్యంలో అడుగు పెట్టి, ఆంధ్రాపారిస్ నడ్డమీదికొచ్చారు సీతారామ లక్ష్మణులు అంతే లక్ష్మణుడు కొరకొరలాడుతూ యెర్రగా చూశాడు రామా! నీమూటనేమోయాలా ఈనీడయెందు కొచ్చిండిటా విలాసంగా నడవటానికా నీమూటనువ్వే మొయ్యి అని మూటరామునినెత్తిన పెట్టాడుట రాముడేమీ అనలేదు రాత్రి నిద్రపోతుండగా రాముడు లేచి ఆంధ్రాపారిస్ మట్టికొంచెం మూటగట్టాడు పొద్దున్నా ప్రయాణం సాగించారు ముగ్గురూ ఆంధ్రాపారిస్ గడ్డదాటారు అంతే లక్ష్మణుడమాంతం వచ్చి రాముని కాళ్లమీదబడి అపరాధం! అన్నా రామచంద్రా! మూటలు మోస్తున్నావెందుకు? నేను వచ్చింది దేనికి? అని లెంపలేసుకుని మూటలాక్కుని ముందునడిచాడు రాముడు తలపంకించాడు. మధ్యాన్నమైంది. ఒకచోట ఆగివిశ్రాంతి తీసుకున్నారు రాముడు తాను తెచ్చినమూటవిప్పిమట్టి పరిచాడు తమ్ముడిని పిలిచి దానిమీద కూచోమన్నాడు. లక్ష్మణుడు కూచున్నాడు. గభీమని అన్నను దూషించం మొదలెట్టాడు రాముడు తమ్ము

డిని చెయ్యిపట్టుకు అవతలికితీసి కెళ్లాడు మళ్లా క్షమాపణ చెప్పు కున్నాడు లక్ష్మణుడు రాముడు అదంతా ఆంధ్రాపారిస్ స్థల మహాత్మ్యం గదా అని సంతోషించాడు.

పారిస్‌లాగే ఆంధ్రాపారిస్‌గూడా గొప్పకూడలి గొప్ప రైళ్లన్నీ ఆంధ్రాపారిస్ స్టేషన్లో ఆగివెళ్లాల్సిందే, అక్కడ ఇంజనురిపేరేవేసే కాఖ్గానావున్నది తెల్లారుజామునించే వేడి వేడి కాఫీఫలహారాలందుతాయి మధ్యాహ్నం భోజనం అందుతుంది రవాణా బాగుంటుంది పళ్లుకూరలు తాజావి దొరుకుతాయి. శ్రీరామనవమి భద్రాచలంలోలాగా చేస్తారు రెండవభద్రాచల మని పేరు తెచ్చుకున్నది వర్ణబేధం అటిపాటించరు మస్తాన్ ఉర్సుగూడా గొప్పగా జరుగుతుంది, హిందువులు గూడా పాల్గొంటారావుర్సులో సంఘాచారం కోసం మర్యాదలు చెల్లించేవారు గాని యెక్కువ తక్కువ కులాలని అవమానించే వారూ గాదు కించేపంచేవారు గాదు సమిష్టివ్యవసాయం మొదట్లో వివాహ పద్ధతిమీద గౌరవముండేది. పోను పోను పెద్ద భక్తిసన్నగిల్లింది వివాహవ్యవస్థమీదా నమ్మకం సడలింది విధిగా పెళ్లినాడు పిల్లకుసొమ్ము పెట్టి భూమి రాసియిచ్చేవారు అదీపోయింది,

ఆంధ్రాపారిషియన్స్‌లో విశేషమేమిటంటే కంటికి సద రుగా వున్నదే మెచ్చుతారు యేదో ఒకటని సరిపెట్టుకోరు స్త్రీ అంతే, దుస్తులూ అంతే తిండీ అంతే.

వ్యాపార రీత్యా యితర ప్రాంతాలవారు వచ్చి వ్యాపా రం చేసి పైకివచ్చారు ఇక ఆంధ్రాపారిస్‌వదిలి వెళ్లబుద్ధిగా

లేదు మార్వార్, కాబూల్, గుజరాత్, పఠానులు వడ్డీవ్యాపారం, వెండిబంగారు, బట్టల షావులు జీడిపప్పు, అక్రూట్ అల్ప్రకారా, గులలాండ్, అల్లంమురబ్బా చాలారుచి వారి ఆచారాలు నిలుపుకున్నారు వైరంలేదు. స్నేహంగానే గాదు ప్రేమగా గూడా వుంటారు.

నాగేంద్రశర్మ కూరలువ పట్టించుకుని కూలివాడు వెంట రాగా వస్తున్నాడు కాశిమ్ అనే ముస్లిమ్ రొప్పుతూ ఆయాస పడుతూ, చొక్కచిరిగి, టోపీ కిందబడి షరాయి చిరిగివస్తుంటే యెదురువెళ్ళి పట్టుకున్నాడు, నాగేంద్ర కాశిమ్ నాగేంద్రను ఘట్టిగావాటేసుకున్నాడు. యేడుపు మొహం పడింది,

అదేమిటి ఖాశిం! అంతభయమేమిటి? మర్ద్ విగదూ నిదానించు అన్నాడు నాగేంద్ర.

దాన్కీదివానా అనినామ్‌సాబ్! బీబీమెరీ ఔరత్ తాలాకే తీసుకో అవనీమర్ద్ యెవడితో దోస్తీచేస్తేనాకెందుకు? కౌన్ కిస్‌కా? అల్లా తప్పితే నీకెవడు పసంద్ నహీ? అ బీసాబ్, బచ్చే బచ్చియాంలేరట నువ్విచ్చావా? అంటుంది ఔరత్. శిలార్ వక్కముసిలమ్‌గాదు మతం యిప్పించారు వాళకి వాడుబండ ముస్లిమ్ ఇంటిచొప్పకట్టె థైస్‌కూడాల్‌రే? అంటారువాళ్లు వాడు నమాజ్ వేయడు బహమని ముస్లిమ్‌వాదు అని చెప్తే వాళ్లదోస్తీ బంద్‌కాకపోగా అల్లామే రాఘల్‌కి అనాతుగాకియాసాబ్. నేనేమో ఔరత్‌కి పాలస్‌పోషణ్ సేయాలిట ఖుషీపుల్లాతోట ఖర్చయి వ్యసన్నానని కొట్టిబాది జీతంలాక్కుంటుంది. అల్లా నవ్వుతూ దేఖతార హరాహై, అజ్, జీతం యింటికితేలేదని.

మరోఔరత్‌తో జల్సా చేశానని చంపేస్తానంటూ వెంటబడి బీ బీ అని బోరుమని యేడిచాడు ఖాశిమ్.

కాశింబీ మాంసం కోసేకత్తితో రానే వచ్చింది కాశిమ్ నాగేంద్ర వెనక దాక్కున్నాడు.

ఛోడ్‌దొసాబ్ వహ్ బేవకూఫ్, చోర్, బద్మాష్, నమ్మక్ హిరామ్ లుచ్చా ఘరానా ఔరతోంసే దోస్తీకర్తాహై ముఃజే మాలూమ్ ఐసానకరో అని యింటి పట్టునే షండమన్నానని సాబ్, ముఃజ్ వర్‌కహాఁనియా, అల్లి చెప్తున్నాడు ఖానీకర్ సత్తీ అని మీది కొచ్చింది.

నాగేంద్రదాని చెయ్యి ఘట్టిగా పట్టుకునేవఃటికి, తాళ లేక కత్తివదిలేసింది కాశింబీ నాగేంద్ర అకత్తిని, ఆదాపునే ప్రవహిస్తున్న పంటకాలవలోకి విసిరేశాడు.

ఝూటా బోల్తీహైసాబ్ మైప్యార్‌నహీఁ కరతా ప్యార్ కర్తీతో తాలాక్ తీసుకునే కరతా నాకోసం రోనేవాలీ ఔరత్‌హైఁ, ఖురాన్ నాకునాల్గుశాదీ కరనేకీ పర్మిషనిచ్చింది. నాకుహిల్ వున్నది వహ్ ఘరానా ఔరతోఁక్ బద్‌నాకు దేతీహై పెళ్లాంచేతిలో కత్తిలేదుగదా అని పక్కకొచ్చి నిలబడ్డాడు.

వాళ్ళిద్దర్నీ పరిశీలించాడు నాగేంద్ర, కాశింబీ రజియా సుల్తానాలాగా వుఁటే ఖాశిమ్ వర్షియా చక్రవర్తిలాగావున్నావు హోదాను చెప్పే అలంకారాలు లేవంతే శరీర సౌష్టవం, రంగూ అందం వున్నాయి ఖాశిమ్ గడ్డం నిగనిగలాడతూ నల్లగాపట్టు లాగా వున్నది. దాన్ని షోగ్గా కత్తిరించాడు, కాశింబీ కేశరాశి పిరుదుదాటుతున్నది జర్దానమిలిన నోరు మోహం మీదపడే అల

కలు మరింత అందమిచ్చాయి నల్లని చీర కొటగునెత్తి మిద వేసుకున్నది బీబీ వచ్చగావుంటుంది. ఈ లోపం శిలార్ నవ్వుతూవచ్చాడు.

సలామాలేకుం సాబ్ లేదోనో దివానేహై. దివానాఖానాలో చేర్పించండిసాబ్ ఘర్‌మేఁ రోజూ లడాయి జగడాహోతాహై. మంచి చెపుదామని వెళ్తే, బద్మాష్‌నైనాను. అన్నాడు. భార్యాభర్త లిద్దర్నీ చూస్తూ అన్నాడు నాగేంద్ర,

మీరిద్దరూనాతోరండి మీయిద్దరి మధ్య అగాధమైన ప్యార్‌వున్నదని ఋజువు చేస్తా అన్నాడు.

ముగ్గురూ గుడ్లుపెట్టుకుచూశారు శిలార్ వెళ్లిపోయాడు. కూలీవాడు వెంటరాగా ఆయిద్దరి నీవెంటబెట్టు కెళ్లాడు నాగేంద్ర

వరండాలో ఆకులేసి వాళ్లిద్దరికీ భోజనం పెట్టాడు.

నాగేంద్ర తల్లి కంసాలిని యింటికి పిలిపించి రవ్వల కమ్మలు చేయిస్తున్నది పాతనగలకి మెరుగిపెట్టమన్నాది, వెండిపామానుకూ మెరుగుపెట్టాలి. వీరాచారి విశ్వబ్రాహ్మడ వన్నీ చేస్తున్నాడు,

కొలిమి వెలుగుతున్నది. కొంతబంగారం కరగేసి అంద విమరోలోహాన్ని విడదీసి అమూస అవతలుంచాడు కొలిమిలో రెండు కడ్డీలు యెర్రగా కాలుతున్నాయి.

చూడుఖాశిమ్! విను నీస్త్రీ దివానా అన్నావు నమక్ హరామ్‌అన్నావు తాలాక్ యివ్వటం లేదన్నావు పక్కముస్లిమ్ కాని వానిని ప్యార్‌కర్తీహైన? దీనికి శిక్షయేమిటంటే, బీబీ

వీపుమీద, ఆ గుడ్డీలతో ఆరువాతలు పెట్టాలి రవికతీసేయు మను అధికరించలేనంటె, తాళ్లతో బాది చర్మాలూడ దీయటం మరో పద్ధతి అని కాలేచువ్వ అందుకున్నాడు నాగేంద్ర,

కాశింబీ భయపడిపోయింది కళ్లు పెద్దవైనై.

సాబ్! మైనేగల్తీకీ ముజేమాఫ్‌కరో శిలారీమా మధ్య జగడం పెట్టాకు రావద్దని చెప్పండి అనిసాష్టాంగపడింది. నల్లని జుట్టు వెన్నంతాకప్పింది.

లే లే నీసాజన్‌కి శిక్షవేద్దాం పోనీ వాడికి బుద్ధిరావాలిగా ఘరానా జొరతోం కీఘర్‌కివెళ్ళకుండా కాళ్లూచేతులూ నరికి స్మశానంలో పడేద్దాం మాలోసారంగ ధరుడనే షాజాదా రాజు భార్య తనకు పిన్తల్లి అయినా ఆమెకోసం పోతున్నాడని న్యాయస్థానంలో బుజువైతే అదే శిక్షవేశారు అలా అంటూ చువ్వలు కొలిమిలో వుంచి కత్తితెచ్చాడు.

చూడు కాశింబీ! నువ్వువాడిని ఖూనీ చేస్తానన్నావు అదంత మంచిపద్ధతిగాదు వాడుదయ్యమై నిన్ను పీడించ వచ్చునే చెప్పింది చెస్తే యెక్కడికీ పోలేదు ఇంటి పట్టున వుంటాడు నీబిజినెస్‌కి సాయపడతాడు నీకు రవికలు కుట్టటం వచ్చు. జరీబుటెదారీ పనివచ్చు పటోరీలూ, చమ్కీకుట్టటం వచ్చు. చీరల మీద పూలుకుడతావు నేను నీకు న్యూమోడల్ మెషీన్ వాయిదాల పద్ధతి మీదయిప్పిస్తా రోజుకు మూడొందలు కళ్ళజూస్తావు ఠీక్‌హై? అన్నాడు సీరియస్‌గా చూస్తూ.

ఖాశిమ్ భోరుమని యేడిచి, చేతుల్లోమొహందాచు కున్నాడు.

ముజేమాఫ్‌కరనా బీబీ! సాబ్! నన్ను లంగడా చేయద్దు. బీబీకి పసంద్ అయిన వానిని బీబీ ప్యార్ చేయచ్చు నేనే పాలస్ పోషస్ చూస్తామాఫ్‌కరో. అని విలపించాడు.

కాశింబీ జాలిగా చూసింది కాశిమ్‌నెత్తిమీద రాచింది.

వీధి గుమ్మంల అవతల నిలబడి వింటూ తొంగిచూస్తున్నా శిలార్. బహుత్ అచ్ఛాహై సాబ్! అని వెళ్ళిపోయాడు,

కాసేపు యేడవనిచ్చి కాశింబీ ఖాశిమ్‌ను లేవదీసింది. సలామ్ ఆలేకుంసాబ్, అని మొగుణ్ణి తనకు అనించుకుని వీవు మీర్ రాస్తూ నడిపించుకు వెళ్తు అన్నది నీకంపొడర్ ఉద్యోగం చేసుకో నాకు కావలాకాయక్కర్లా మంచిపేరు తెచ్చుకున్నావు గదూ దయగలవాడంటారు నిన్ను. బాబువాకు మెషీన్ యిప్పిస్తాడు నేనూ సంపాయిస్తా అచ్ఛా, రోనామత్.

ఇద్దరికీ ఉన్మాదం తగ్గింది అని నవుకున్నాడు నాగేంద్ర

## 2

అదీ స్టేల్ ఆంధ్రాప్రారిషియన్ను నాగరకులైనారు అయి దేశ్లలో ఖాశిమ్‌కి యిద్దరు పిల్లలు గలిగారు. ఆంధ్రాపారిస్ విస్తరిస్తూ, కొందశీకుల నాదరిస్తూ భేదభావంలేక, నక్సల్‌స్టుకీ, టెర్రరిస్టుకీ, ఎక్స్ట్రిమిస్టుకీ గూడా ఆశ్రయమివ్వగలుగుతున్నది వ్యాపారం వృద్ధిజెందింది రైతేస్టేషన్ మోడరసైజ్ అయిప్లాట్ ఫామ్స్ పెరిగిస్తై,

మూడుకాలపల మీద మునువు ఒకటే వంతెన ఇపుడు రవాణాసౌకర్యం కోసం నాల్గువంతెనలు వెలిశాయి.

శరత్ భార్యకుసలహాయిచ్చాడు. నువ్వింకవాళ్ళింటి కెళ్ళ టం మానేయరాదు: నీకోరికతీరిందిగా.

వాడు అందదండగావుండి, వుపకారమే చేస్తున్నాడు గదండీ అని దీర్ఘం తీస్తూపోయి, ఉయ్యాల్లోవున్న బిడ్డనెత్తుకున్నది శ్యామల నావంటి మీదనగలు నావంటిమీదేపున్నాయి కొత్తవీ లేవు మిమ్మల్ని గౌరవం గానే చూస్తున్నాము మా తమ్ముడికొడుకును కేసులోంచి విడిపించగలిగాడు. నామోహం చూసి చేయలేదు,

శరత్ బంధువే సుదర్శనం సుదర్శనం తనచెల్లెలి పెళ్లిచేశాడు తల్లిపోతున్నప్పుడు తల్లికిచ్చిన వాగ్దానం నిల బెట్టుకున్నాడు తల్లినగలన్నీ చెల్లివంటి మీద పెట్టేకాడు.

అదేంఖర్మో సుదర్శనం బావమరిది ముత్యం వస్తే యేటా జబ్బుపడతాడు ఆపరేషనైనా కొదువలేదు బావమరిది. కాయంకోత పడుతూనేవుంటుంది పుప్పిపన్ను పీకించుకుంటాడు టాన్సిల్స్ తీయాలన్నారు కొయ్యగండ బుట కళ్లల్లో అవీతాలగించారు దబ్బకాయం నెత్తురుగడ్డచితక లేదని ఆపరేషన్ జరిగింది మధుమేహం వచ్చిందన్నాడు డాక్టరు ఇంకవచ్చుంచూడాలి తీపి మానేయాలి క్రమంగా బలహీనమైనాడు చెల్లేలే అన్నీ చేయాల్సివచ్చింది అత్తగారూ లేనలేసు మేహనెప్పుల వల్ల కాళ్ళువనిచేయవు డేకుతుంది కోడలే సాయం రెండవకొడుకు లా చదువుతున్నాడు, ఆడపడుచుకొన్నుకి వస్తుంది.

సుదర్శనం చెల్లెలు బొద్దుగా, యెర్రగా వుంటుంది బైట బడదు నిండుకుండలాగా వుంటుంది.

ఆంధ్రాపారిస్‌లో ఒకనాయుడు కంచికామాకీ ప్రింటింగ్ అండ్ పబ్లికేషన్ సంస్థ అని పెట్టాడు మొదట్లో యేదోచిన్న బిల్లు ఆది వ్యాపారం మీద వచ్చేలాభాలతో అంతస్తులు పెరిగి ది కథల సంపుటి, నవలికలు, ఆహ్వాన పత్రికలు, విజిటింగ్‌కార్డ్స్ కరపత్రాలు గ్రీటింగ్స్ ప్రింట్ అవుతాయి, కాగడా అనే నాలుగుపేజీల దినపత్రికనడుస్తున్నది మూడో అంతస్తు లేచింది రెండవ అచ్చుయంత్రం కొన్నాడు పనివారి సంఖ్య పెరిగింది సరసుడని పేరుబడింది డ్రెస్ చేసుకోటం గూడా చక్కగా చేసుకుంటాడు. నాగరికతోపాటు అతనూ మారుతున్నాడు. ముత్యం చెల్లెలు మాధవి డెలివరీకనివచ్చి మూడునెలలున్నది ఇది మూడవ కాన్పు ఆపరేషన్ చేయించుకున్నది అందుకనిమరో రెండునేలలుండాలన్నారు.

వదిన అన్న సుదర్శనం మంచానపడ్డాడని, చూచి వస్తానని వదినతో చెప్పి వెళ్ళింది,

చాలా ఖబుర్లు చెప్పింది. కాఫీ చేసి యిచ్చింది మళ్లా మరిచిపోయి చెప్పకుండా వెళ్ళిపోతానే మోనని చెప్పేసింది.

నీ చెల్లెల్ని పబ్లిషర్ నాయుడు పరించాడు బావా! వదినకు పెళ్ళినాడు పెట్టిన కట్టదండాకానుల దండాలేవిప్పాడు, పెళ్లినాటికి మాఅన్నయ్య సుదర్శనానికి ముప్పైనాలుగేళ్ళని నమ్మించారుగా నీ బావా! నిజలగా చూస్తే నలభైనాలుగు. అంటే అయిదోపడిలో వున్నాడన్నమాట తలకురంగు, పళ్లు కట్టించుకున్నాడు ఇపుడు మనిషి సొమ్ములేనిదీ జరగదు. చాలా తీసేశాడు వదినకు వంట్లోనలతగా వున్నది అని పక్కదులిపివేసి దిండు సరిగాపెట్టింది.

కూర్చులోపున్న సుదర్శనం విన్నాడు కళ్లార్పుతూ అన్నాడు నీవనేది నిజమైతే మాధవీ! నేను మీవదిన్ను డెలివరీకి తేళ్కర్లేదు పాతకాలపునగలమ్మి తన పిల్లలవంటిమీద పెట్టుకుంటుందని పెట్టాను.

మాధవి వెళ్ళిపోయింది.

## 3

ముత్యం భార్యసువర్ణ భర్తచేత భోజనం చేయిస్తున్నది. తీపిలేకుండా, డయట్ చూడాలి. పిండిపదార్థంలేనివి తినిపించాలి ఈమధ్యేడాక్టర్లతో పని తగ్గింది, చెవులో ఇన్‌ఫెక్షన్ తగ్గిపోయింది.

బల్లముందున్నాడు ముత్యం వాడిపేరేమిటి? అన్నాడు దిండుకానుకున్నాడు చేయిబల్లమీదున్నాది మోచేతిదగ్గరగా కంతి కనపడుతున్నది.

ఈకంతిగూడా తీసేయించుకోరూ? పెద్దదౌతున్నట్టున్నది అన్నది పెరుగుఅన్నం తినిపిస్తున్నది.

సర్జన్ చక్రపాణి, అది ప్రమాదకరమైందిగాదన్నాడు.

నాయుడు అని చెయ్యికడుక్కుంటున్నది భార్య మళ్లా అదే ప్రశ్న వేశాడు యెన్నాళ్ళనించీ తెలుసు? పవాబివ్వలేదు సువర్ణ తువాలా తెచ్చియిచ్చింది.

మానలేవూ? అన్నాడు ముఖంవంక చూస్తూ

అందరం అన్నీ చేయలేము. అనియాలకి పొడి లవంగం తెచ్చియిచ్చింది.

నలుగురినోళ్ళలోనానవూ? అన్నాడునవ్వుతూ

మర్యాదగా గుట్టుగానేషన్నాడుగా అన్నది.

నీకే తప్పుగా తోచలేదూ? అన్నాడుజెంటిల్‌మాన్ ఇరిటేట్ చేస్తున్నాడే అన్నట్టు చూసింది సువర్ణ మీపెద్దపిన్ని మనమరాలు శాంతి మొగుడి స్వభావాన్ని భరించలేక, ఆయనపేరు విజయ విలాసం చూడలేక నగలతోసహా హోటల్లోనడిపేవాడితో వెళ్ళిపోయింది మనవూరినిక్ నేమ్ ఆంధ్రాపారిస్ మార్పు అనేది చాలా యిష్టం మనకు మీబాబాయిలేడీలే యెవరోగాదు, ఆయన దాయాది తమ్ముడి భార్యే కమలం ఆస్తివరురాలు మరోపెత్తల్లి మనమరాలు సినిమాపిచ్చి పట్టిస్టార్‌కావాలని వెళ్ళింది మరో స్టాఫ్‌తో అక్కడంతా మోసమని తెలిసి యింటికివచ్చేనాటికి ప్రెగ్నెంట్ తల్లీదండ్రీరానివ్వలేదు అమ్మమ్మ మనమరాల్ని రాజధాని తీసికెళ్ళి పనికానిచ్చి తెచ్చి అత్తింటోదింపి, చంపేసు కోండికోడల్ని నాతదనంతరం నారెండెకరాలు దానికి చెందుతాయి. బుద్ధివచ్చి వుండాలీపాటికి రోజూచావగొట్టి చెవులు ముయ్యండి గదిలోపెట్టితాళంవేసి అన్నం నీళ్లు అందనివ్వక చంపేయండి మీకోడల్ని మీకప్పగించాను దానికి కీర్తి అపకీర్తులుమీవీ. అని వచ్చేసింది. మరో పెత్తండ్రిమనమడు కోచింగ్ సెంటర్ నడుపుతుంటే కోచింగ్‌కి ఒకగృహిణి వచ్చేది టీచరు ట్రైనింగ్‌కి వెళ్లాలంటేమెట్రిక్ పాసుకావాలిట చాలా చిన్నకిరాణా షాపు నడుపుతున్నాడు భర్త సుందరచెట్టి చెట్టి భార్యా ముగ్గురు పిల్లల్ని కన్నది ఓర్పుపట్టి బి కామ్ పాసైనావన్నది బాంక్‌లోక్లార్క్‌గావెళ్లింది ఇపుడు కోచింగ్ అవసరంలేదని రావటంలేదట, మనవూరికి అలవాటైపోయింది యెవర్నితప్పుపట్టాము ఇంకాఘనులున్నారని తెలిసి సంతోషిస్తు

న్నాము మీబంధువే మరోరాష్ట్రం వెళ్ళిపోయింది భర్త వేపు వారూ వెళ్ళిరమ్మని అడిగారుట మీ అబ్బాయి చేసేపనులు బాగున్నాయా నాకు బాగులేవు ఇన్నాళ్ళు పేదలనువంచిస్తూ వచ్చాడు ఇపుడుకులస్త్రీలను వంచిస్తున్నాడు పడగ్గదిలో నేను మినహా యెవరో ఒకరు మీకంటబడుతుంటే కలగజేసుకోలేదేం? ఇపుడే తప్పుగాతోచిందా? అనిరాలేదు అని పెద్దలెక్చరిచ్చింది సువర్ణ.

చాలాతెలుసే దీనికి? మన్నుదిన్న పాములాగావుండేది. అనుకున్నాడు ముత్యం.

వాడినోసారి వచ్చి నాకు కనపడమను నేనుమాట్లాడాలి. అన్నాడు బింకంగా.

4

రాత్రి పదకొండు దాటాక నాయుడువచ్చాడు. వయస్సు తక్కువే నలభై నలభై అయిదు వుండచ్చు తలనెరవలేదు. పరిమళతైలంవాడు తాడుచిక్కని క్రాపు పొడుగాటి బొట్టు మొహానికి అందమిచ్చింది సిల్క్‌లాల్చీ పట్టంచుల వుత్తరీయం పట్టంచుల ఖద్దరుదోవతి వేలికి రవ్వవుంగరం రిస్టువాచీ మనిషి బాగా తెలుపు చెప్పులు వాకిట్లోనే వదిలివచ్చాడు, ముత్యం కూచోమన్నాకే కుర్చీలో కూచున్నాడు. అందమైన మీసాలు తెల్లని గుండ్రని బుగ్గలమీద రింగులుతిరిగివున్నాయి. కళ్ళజోడు మెరుస్తున్నది ఖరీదైన చేతికర్ర కుర్చీకానించాడు. తాంబూలం సేవించి వచ్చాడు యెర్రని పెదిమలు,

---

వాలుకుర్చీలోవున్న ముత్యం. మీకులస్థులేన్న మచ్చిక చేయకపోయారూ? నేరనిమనిషిని వంచించారు. అన్నాడు.

మాది వామాచారమండి స్త్రీని సంతోషపెట్టటమే మజ్వోద్దేశం కలకంఠి కంటి కన్నీరొలికిన సిరి యింట నుండ నొల్లదు అని నమ్మతాము నాకుభేదభావమూలేదు ద్రోహ బుద్ధీ లేదు పబ్లిషర్నీ బుక్‌సెల్లర్నీ కామాక్షి బుక్‌సెంటర్ అని ఓపెన్ చేయబోతున్నా కొంతకాతం తీసుకుని, కొత్తగావిడుదలైన నవలలు నాటకాలు కథలసంపుటి అమ్మి పెడతాను, విరామసమయంలో ఇంగ్లీషు తెలుగునావెల్సు చదువుతాను దిహెచ్‌లారెన్సు నవల చదివాను జనులాయిన్ని కొట్టుకిడ్సారు మీరా నవలచదివారా?,

లేదు నాకు అలవాటులేదు.

ఒకగొప్పతార అపారంగా ధనార్జన చేసినామె పెద్ద అయాక గూడా పెళ్లాడింది మంచానబడింది హాస్పటల్లోవుండిపోయింది అదినయమైయింటికి వస్తున్నదనుకుంటే కారుప్రమాదానికిలోనైంది మెడవిరిగింది మళ్లాహాస్పటల్ ఆమెగుడిని విసుగేసి విడాకులిమ్మన్నాడు. సరేనని నష్టపరిహారమిచ్చి ఆమెగుడిని సంతోషంగా వంపింది వాడాడబ్బుతో వైభవం చవిచూశాడు అంతకుముందుట్రక్‌డ్రైవర్ అంతే స్త్రీని ఆరాధిస్తారు వామాచారులు సువర్ణ మీసంఘాచారాల్ని పాటిస్తున్నారుగా మిమల్ని సేవిస్తూ, మీవృద్ధమాతని మీతోడబుట్టిన వాళ్లని గౌరవంగా చూస్తూ వారి అక్కర తీర్చి వంపుతున్నారు. ఆమె కారణంగా యింతమటుకు యేమీ అమ్మలేదు అని సెర్మన్‌లాగా చదివాడునాయుడు,

దానికి ముత్యం, ఒకవేళిదంతా వీధికెక్కి, నాభార్య పబ్లిక్‌ప్రాపర్టీ అనుకుని ప్రతీటామ్‌డిక్ అండ్ హారీపిలిపించుకుంటారేమో అసూయలు పెరిగి హత్యవరకూ వెళ్ళదూ వ్యవ

హారం మాబంధువొకడలాటి హత్యకు గురి అయినాడు దోడ్లో బెడ్‌మీదున్నది మూడోవాడనుకుని మొదటివాడు చంపేశాడు మరునాడు తనచేత హత్య చేయబడింది భర్తేననితెలిసి పారి పోయాడు అని కవటపునవ్వు చూపాడు,

సువర్ణ, అంతమందికెలా అందుతుంది? కోటలాంటి యిల్లూ చుటూతా మనుషులూ

నీకెలా అందింది? కోబలోవలికొచ్చావా?

చెప్తా చెప్తా మీకు మధుమేహంవల్ల రక్తపోటు గూడా వస్తున్నది మృత్యుంజయుడు గారూ బలహీనత యేర్పడింది. మీతండ్రిగారి మేనత్తకూతురు దమయంతి మెడిసిన్ పూర్తి చేస్తుండగానే ఓ డాక్టర్ని పెళ్ళి అయినవాడేసుమండీ మళ యాళీ, చాలా తెలుపు వేరే మతం గూడాను, చూసింది. వాడి నెలా వంచించిందో డిటెయిలున్నా తెలియపునాకు, వాడినితిరువతి తీసి కెళ్ళిపెళ్ళాడి అమెరికా గూడా తీసికెళ్ళ గలిగింది. బంగా రమూ స్త్రీ బాగా ఆకర్షిస్తాయి, వాటిని సూదంటు రాయి అంటే మనం అయోమయము అన్న మాట అని నవ్వాడు.

ఆదమయంతి గొప్పతనమేమిటంటే అతని భార్యాబిడ్డల్ని వదిలేయమనలేదు వారినీ అమెరికా తెప్పించగలిగింది. సువర్ణ మెంటాలిటీనాకలాకనబడింది డాక్టర్‌దమయంతి ఆంధ్రాపారిషి యనే ఈదావులనే అయిదుమైళ్ళ దూరంలో కరెవరంలో పుట్టిం ది. వాళ్ళనాన్న రైతాన్న.

యేమిటి నీవన్నది? నీకూఫామిలీ వున్నదా?,

వున్న దండి రాజధానిలో వున్నది ఆమెతగాదాపడదు. రాజకీయాలిష్టం ఉద్యమాల్లోపాల్గొంటుంది ఆమెగొడవలో ఆమె వుంటుంది.

లేవలేనుగదా అని దిలాసాగా ఉన్నట్టున్నది నీకు నీతల చితక్కొట్టించగలను డబ్బుకోసం గడ్డితినేవారూ హత్యచేయుటానికి జంకని వారు ఉన్నారు, అన్నాడు ముత్యం తల ఆదర సాగింది.

మీరు నాతల చితక్కొట్టించగలరో లేరో చెప్పలేనుగాని. నేను షూర్‌గా మీమెడకు వురిపెట్టించగలను మృత్యుంజయుడు గారూ. చిన్నప్పటి నించీరోగాలను జయిస్తూ వస్తున్నారు. కామెర్ల తరవాత లా పూర్తిచేస్తున్నారు మీరు అప్పటికింకా మీకు మంమ్స్ అనే వ్యాధి యెటాక్‌చేయలేదు చంద్రావతి అనే అమ్మాయి అందింది మీరు లా పూర్తిచేసి అప్రెంటిస్‌చేసి యింటి కొచ్చారు గాని చంద్రావతి యిల్లు చేరనేలేదు నిపూలేదు నేనే ఆచంద్రావతి తమ్ముడిని తల్లీ తండ్రీపోగా తానే పెంచింది నన్ను తండ్రియిచ్చినకొద్ది పితార్జితం పాడుచేయనేలేదు. ఆ అక్కకోపం వెతుకుతూనే ఉన్నా ఆమెయిచ్చిన ఆస్తినాజీవనాధారం తపించిపోతూ పెద్దవాడి నౌతుండగా కొంత ఆచూకీ చిక్కింది. బీట్ పోలీస్ వృద్ధుడైపోతూ కథలాగా కొంత చెప్పాడు కోర్టులోని హెడ్‌గుమాస్తా చనిపోతున్న డిస్ట్రిక్ట్ మాజిస్ట్రేట్ కొంత కంటిన్యూచేశారు పోస్ట్‌మార్టమప్పుడు అక్కడున్న నర్సు

రిటైరైంది ఆమెకొంత వెలుగు చూపింది నాసోదరికి సంతతి కలగబోతున్నది యేదోనెల ఇద్దర్నిచంపించావు ఇపుడు మీ రన్నమాటలు రికార్డు అయాయి వినిపించనా? తప్పించుకో లేవు ఈగదిలోనే ఆయంత్రం అమర్చిపుంచాను మనిషిసాయం లేనిదే రోజుగడవదు ఆస్తికివారసుడు వస్తున్నాడని సంతోషించక, బెదిరించటం అవివేకం మొన్నీమధ్యే మళ్లీకొన్ని ఫోటోలు నమ్మి వెతుక్కుంటూ వచ్చాయి ఆక్సిడెంట్స తీసి పేపర్లకమ్మటం, బ్లాక్‌మెయిల్ చేసిధనార్జన చేయటం ఆఫోటోగ్రాఫర్ వృత్తికానివాడూ గడ్డురోజులెదుర్కున్నాడు నేను నాసోదరి కోసం వెతుకుతూనే వున్నానని తెలిసిందిట వచ్చాడు.

కావాలా సార్! మీరివ్వగలిగినంత యివ్వండి నెగెటిస్స గూడా యిచ్చేస్తాను వెళ్ళిపోతాను ఇహరాను రాసిస్తా అన్నాడు

నా సోదరి చంద్రావతి పెళ్లిచేసుకుందామని అడిగింది. దాన్ని లూర్‌చేసి మోసగించి దైవసన్నిధానంలో చేసుకుందామని, స్టేషన్లో కలుస్తానని. రాజవీధి వెంటరాత్రిపూట ఒంటరిగా వచ్చేట్టు ప్లాన్‌వేశావు కారుప్రమాదంలో పోయిందని ఖూజుపు చేయాలని ప్లాన్ కాని ఆమె ఫుట్‌పాత్ మీదున్నది. వెనకనించి హెడ్‌లైట్స వడుతుంటే ఆకారుడ్రైవరు ఫుటిపాత్ మీదికెక్కటానికిభయపడి వెళ్లిపోయాడు వెనకవస్తునలారీలూ వెళ్లిపోయాయి, తరువాతిదే ఆసిడ్ బల్బ ప్రమాదం దాంతోపడిపోయింది. ఆమంటలకి తట్టుకోలేక పోయింది, మహానగరంలో నింజం

బైటికి రావటాని కెన్నేళ్లువడుతుందీ అమ్మమ్మా. నాయనమ్మా మనుమరాలికోసం యెదురు తెన్నులు చూస్తూ, దిగులుతోనే పరమపదించారు.

ప్రజలగోత్రాలు రాజులకి తెలిస్తే, రాజులగోత్రాలు బానిసలకి తెలుసని ఒక వింతసామెత వున్నది,

ఆంధ్రాపారిషియన్ నైతే నాజోలికిరాకు సువర్ణని గౌరవంగా చూడు మేము నీ శ్రేయస్సుకోరుతున్నాము వెంగవిలాగా వీధినబడిందా డబ్బుకోసం పగటిపూట నాఆఫీసు కొచ్చి యాగీ చేసిందా? అమాటకొస్తే మృత్యుంజయ సువర్ణ అడవడుచే భర్తనియాగీ చేస్తున్నది కోర్టుకీడవాలని చూస్తున్నది.

ఇది ఆంధ్రాపారిస్ ఆత్మరక్షణకోసం భార్యను పణం పెట్టిన ధర్మరాజులున్నారు ఆంధ్రాపారిస్‌లో అలా అంటూలేచాడు నాయుడు చేతికర్ర అందుకున్నాడు.

(((o)))